31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శుక్రవారం 03 ఏప్రిల్ 2026 పేజీలు : 8

### మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను
# వినియోగించుకోవాలి

- రైతులకు మేలు జరిగే విధంగా ప్రజాప్రతినిధులు కృషి చేయాలి
- ఇబ్రహీంపట్నంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మంత్రి అడ్లూరి



**చురకలు ప్రతినిధి,ఇబ్రహీంపట్నం , ఏప్రిల్ 2 :** మొక్కజొన్న రైతులకు మద్దతు ధర కల్పించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న మొక్కజొన్న కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి -2లో

### ఘోర రోడ్డు ప్రమాదం
# ముగ్గురు యువకులు మృతి
### ధర్మపురిలో విషాదం.. ఆటోలోని 8 మందికి గాయాలు



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 3:** ధర్మపురి పట్టణ శివారులో 63 జాతీయ రహదారి పై భారత్ పెట్రోల్ బంక్ సమీపం లో బుధవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదం లో ధర్మపురి పట్టణానికి చెందిన మాదాసు అమర్నాథ్,గొల్లపల్లి మండలం లోని అబ్బాపూర్, కు చెందిన పడాల మయంక్,సారంగపూర్ మండలం లోని రేచపల్లి కి చెందిన కోలా రిశ్వంత్ లు అక్కడికక్కడే మృతిచెందారు. వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మపురి పట్టణానికి చెందిన అమర్నాథ్,ఇటీవల ఇంటర్ మొదటి సంవ6 పూర్తి చేసుకున్నపు8.అదే విదంగా రిశ్వంత్, మాయాంక్ లు ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసుకుని ధర్మపురి లోని అమ్మమ్మ ఇంటికి వచ్చారు.సెలవులు అందరూ కలిసి గడుపుతున్నారు. బుధవారం రాత్రి జగిత్యాల వెళ్లి వస్తుండగా 2లో



### జగిత్యాల కలెక్టర్ బి. సత్యప్రసాద్



## ప్రభుత్వ సంక్షేమ పథకాలు
# పకడ్బందీగా అమలు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 2 :** ప్రభుత్వ సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లాలోని జగిత్యాల రూరల్ మండలంలోని పొలాస గ్రామ పరిధిలో గల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా రాష్ట్ర గీతాన్ని ఆలపించి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సందేశాన్ని వినిపించారు. అలాగే వీడియోను ప్రదరి ?శంచారు. అనంతరం ఈ కార్యక్రమంలో గ్రామముకు సంబంధించి వివిధ శాఖల అధికారులు వారి పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును క్షుణ్ణంగా వివరించారు. రైతు రుణ మాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సభ్యులకు మంజూరైన వడ్డీ లేని రుణాల వివరాలు, కొత్త రేషన్ కార్డులు, పాస్ బుక్కులు, సన్న బియ్యం పంపిణీ, వైద్య సేవలు, తదితర ప థకాలకు సంబంధించి లబ్దిదారుల పూర్తి వివరాలను గ్రామ ప్రజలకు తెలియజేశారు. నూతన పథకాలైన ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, మధ్యాహ్న భోజన పథకం -ఇంటర్మీడియట్ కు విస్తరణ, విభిన్న ప్రతిభావంత ఇంటర్మీడియట్ విద్యా ర్థులకు -2లో

### హనుమాన్ చిన్న జయంతి
# ఉత్సవాలకు పటిష్ట భద్రత

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 2:** హనుమాన్ జయంతి సందర్భంగా కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ నేపథ్యంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ బుధవారం అర్ధరాత్రి ఆకస్మికంగా పర్యటించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో చేపట్టిన భద్రతా చర్యలు, ట్రాఫిక్ మేనేజ్మెంట్, అత్యవసర సేవల అందుబాటు వంటి అంశాలను ఆయన స్వయంగా పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేస్తూ, పోలీస్ అధికారులకు, సిబ్బందికి వైర్లెస్ సెట్ల ద్వారా -2లో





### వైభవంగా హనుమాన్
# జయంతి ఉత్సవాలు

- లక్ష మంది వరకు భక్తుల రాక
- జైశ్రీరామ్ జై హనుమాన్ అంటూ మార్మోగిన కొండగట్టు
- ఎక్కడ చూసినా కాషాయం మయం
- మారని కోనేరు తీరు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 2:** జగిత్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న సన్నిధిలో చైత్రమాస పౌర్ణమి సందర్భంగా జరిగే హనుమాన్ చిన్న జయంతి వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి. బుధవారం సాయంత్రం నుండి భారీగా భక్తులు, దీక్షాపరులు ఇరుముడులతో తరలివచ్చి జై శ్రీరామ్ జై హనుమాన్ అంటూ కోనేరులో స్నానమాచరించి తడి బట్టలతో స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని మాల విరమణ గావించారు. ఎక్కడ చూసినా కాషాయమే సుమారు లక్ష మంది వరకు భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. భక్తులకు ఎలాంటి -2లో

## చిన్న హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**చురకలు విలేకరి,జగిత్యాల,ఏప్రిల్ 2 :** చిన్నహనుమాన్ జయంతి సందర్భంగా జగిత్యాల రూరల్ మండలం చల్గ్ గ్రామంలో జరిగిన వేడుకలలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొని ఆంజనేయస్వామి వారిని దర్శించు కొని ప్రత్యేక పూజలు నిర్వ" హించారు. అనంతరం జగిత్యాల రూరల్ మండలం అంతర్గం గ్రామంలో చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ ఆలయంలో ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ద్వారా మంజూరైన హనుమాన్ ఆలయ అభివృద్ధి కోసం రూ. 5లక్షలు,మడేలేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి కొరకు రూ. 3లక్షల ప్రొసీడింగ్ పత్రాలు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ నిర్వాహక సభ్యులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

## తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు

### -యాదగిరి శేఖర్ రావ్... విన్నర్ స్కూల్ లో వార్షికోత్సవం




**చురుకలు, రామడుగు:** దేశభవిష్యత్తు తరగతి లో నే నిర్మించబడుతుందని టస్మా రాష్ట్ర ముఖ్య సలహాదారులు యాదగిరి శేఖర్ రావ్ అన్నారు. రామడుగు మండల కేంద్రంలోని విన్నర్స్ పాఠశాల లో డ్రీమ్స్ అచి వార్స్ పేరు తో వార్షికోత్సవం గురువారం ఘనముగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టస్మా చీఫ్ అడ్వయిజర్ యాదగిరి శేఖర్ రావ్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు దేశానికి కాబోయే వనరులు వారికి ఉపాధ్యాయులు తల్లి తండ్రులు మంచి నైతిక విలువలు అన్ని మత ల సంస్కృతులు రాజ్యాంగా విలువ నేర్పించాలని కోరారు. సెల్ ఫోన్స్ కు దూరంగా ఉంచాలని అన్నారు. సామాజిక స్పృహ తో ముందుకెళ్ళానికి కోరారు మార్కులు కొలమానం కాదని పిల్లలకు కనీసం 15నిముషాలు అయిన టైమ్ ఇవ్వాలని వారికీ ఎథిక్స్ నేర్పించాలన్నారు విలువల తో కూడిన విద్యా నేర్పించినట్లు అయితే దేశానికి పునాదిగా మారుతారని అన్నారు. ఐదవ తరగతి వరకు హాస్టల్ లో వేయద్దని దాని వల్ల ప్రేమ అనురాగాలు తగ్గుతాయాని సూచించారు. డ్రగ్స్ హల్కహోలు కు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. పాఠశాల కరస్పాండెంట్ పంజాల జగన్ మోహన్ గౌడ్ శ్రీరాముల పల్లి సర్పంచ్ ఒంటెల సుగుణ మాజీ ఎంపీపీ మార్కొండ కృష్ణ రెడ్డి మాజీ సర్పంచ్ లు ఒంటెల వెంకటరమణ రెడ్డి పంజాల ప్రమీల ప్రగతి స్కూల్ చైర్మెన్ రాధాకృష్ణన్ కరస్పాండెంట్ శ్రీనివాస్ పేరెంట్స్ కమిటీ చైర్మెన్స్ సభ్యులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు

మొదటి పేజీ తరువాయి...
మోటారు వాహనాలు, పంటలవైవిధ్యం, సహజ సేంద్రీయ వ్యవసాయం పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ నేరుగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామ స్థాయిలోనే సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. తాగునీరు, రహదారులు, పారిశుద్ధం, విద్య, వైద్య సదుపాయాల మెరుగుదలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. రైతు భరోసా, గృహ జ్యోతి, మహాలక్ష్మి వంటి పథకాలు ప్రజలకు చేరేలా అధికారులు కృషి చేస్తున్నారని, అర్హులైన ప్రతి కుటుంబం ఈ ప థకాల ప్రయోజనాలను పొందాలని సూచించారు. గ్రామ సభలో ప్రజలు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులు నమోదు చేసి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి గ్రామసభ నిర్వహిస్తారని గ్రామ ప్రజలు గ్రామసభలో పాల్గొని వారి సమస్యలను తెలపాలని అలాగే గ్రామ అభివృద్ధికి సంబంధించిన పథకాల వివరాలను నిధుల వివరాలను తెలుసుకోవచ్చని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజల భాగస్వామ్యం కీలకమని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం, పిల్లల విద్యపై దృష్టి పెట్టడం, ఆరోగ్య పరిరక్షణ పై శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు. అంతకుముందు గ్రామంలో వివిధ పథకాల ద్వారా లబ్ది పొందిన కొందరు లబ్ధిదారుల నుండి వారి అనుభవాలను స్వయంగా వారి నుండి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను...

మొదటి పేజీ తరువాయి...
అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరారు. గురువారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ లో మార్క్ ఫెడ్ ద్వారా ఏర్పాటుచేసిన మొక్కల కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కజొన్న సాగు చేశారని అన్నారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్ లో క్వింటాల్ మొక్కజొన్న రూపాయలు 1700 నుండి 1800 వరకు ధర పలుకుతుందని అన్నారు. కష్టపడి పండించిన మొక్కజొన్నకు గిట్టుబాటు ధర కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి జగిత్యాల జిల్లాలో 15 మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరినట్లు మంత్రి తెలిపారు. మొదటిగా ఇబ్రహీంపట్నంలో కొనుగోలు కేంద్రం ప్రారంభించామని రానున్న రోజుల్లో జిల్లా వ్యాప్తంగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. కొనుగోలు కేంద్రాల్లో క్వింటాలుకు రూ. 2400 మద్దతు ధర లభిస్తుందని జగిత్యాల జిల్లా రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. జిల్లాలోని వివిధ హోదాలో ఉన్న ప్రజా ప్రతినిధులు రైతులకు మేలు జరిగే విధంగా పని చేయాలని మంత్రి సూచించారు. రవి సీజన్లో రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు కు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. అధికారులు మిల్లర్లను సమన్వయం చేసుకొని ధాన్యం కొనుగోలు చేయాలని మంచి సూచించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాది నుంచి ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తుమని మంత్రి తెలిపారు. ధాన్యం విక్రయించిన ఐదు రోజుల్లో డబ్బులు ఏవిధంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఇబ్రహీంపట్నం మార్కెట్ యార్డ్ లో రైతులకు ఇబ్బందులు లేకుండా సీసీ ప్లాట్ ఫాం ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. మంత్రి వెంట కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ జువ్వాడి నర్సింగ రావు ఉన్నారు.

# వైభవంగా హనుమాన్...

మొదటి పేజీ తరువాయి...
ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాటు చేశారు. గురువారం తెల్లవారుజామున ఒంటిగంట ప్రాంతంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్‌లు కొండగట్టును సందర్శించి ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తుల రద్దీని తట్టుకునేందుకు ఆలయ అధికారులకు పలు సూచనలు చేశారు.

**తరలివస్తున్న భక్తులు**

నిన్న సాయంత్రం నుండి కొండపైకి భారీగా చేరుకుంటున్న దీక్ష పరులు ఈరోజు కూడా భక్తుల దిక్ష స్వాముల రద్దీ కొనసాగనుంద కొండగట్టు గిరి ప్రదక్షణలో వేలాదిమంది. కొండగట్టులో పౌర్ణమి రోజు నిర్వహించి న గిరి ప్రదక్షణలో వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు ఆంజనేయ స్వామి జయంతి కావడంతో వేలాదిగా తరలివచ్చిన భక్తులు గిరిప్రదక్షిణ చేసిన అనంతరం స్వామివారిని దర్శించుకొని మొక్కలు చెల్లించుకున్నారు

**మారని కోనేరు తీరు :**

ఇప్రతి జయంతికి లక్షల మంది జనం కొండగట్టుకు చేరుకునే నేపథ్యంలో తాగునీటికి మరియు కోనేరులో నీరు నింపడానికి మిషన్ భగీరథ అధికారులు ప్రత్యేకంగా 25 లక్షల లీటర్ల నీటిని అందుబా టులో ఉంచారు. కానీ ఆలయ అధికారులు వీరిని సమన్వయ పరచడంలో విఫలమయ్యారు. కోనేరులో నీటిని మార్చకపోవడం తో మురుగు నీటిలోనే భక్తులు స్నానం ఆచరించారు. ప్రతి సంవ త్సరం ఇదే తంతు కావడంతో దీక్ష పరులు అసహనం వ్యక్తం చేశారు.

# హనుమాన్ చిన్న జయంతి

**మొదటి పేజీ తరువాయి...** ఎప్పటిక ప్పుడు సూచనలు, ఆదేశాలు జారీ చేస్తూ అన్ని విభాగాల మధ్య సమన్వయం కల్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా మాల విరమణ, దర్శనం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని ఆదేశించారు. ముక్యంగా రాత్రి వేళల్లో పటిష్ట బందోబస్తు కొనసాగించాలని, అనుకోని ఘటనలు చోటుచేసుకున్న వెంటనే స్పందించేలా యంత్రాంగాన్ని సిద్ధంగా ఉంచాలని స్పష్టం చేశారు.

**భక్తుల కోసం ప్రత్యేక హెల్ప్ డెస్కులు..**

భక్తులకు తక్షణ సహాయం అందించేందుకు పోలీస్, రెవెన్యూ మరియు వైద్య శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా కాలినడకన వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మార్గమధ్యంలో సహాయక కేంద్రాలను ఏర్పాటు చేసి, తాగునీరు, ప్రథమ చికిత్స, మార్గదర్శక సేవలు అందిస్తున్నారు.

రాత్రి వేళల్లో రోడ్డు ప్రమాదాల నివారణకు రేడియం స్టిక్కర్ల వినియోగం...

హనుమాన్ దీక్ష తీసుకున్న దీక్షపరులు కాలినడకన కొండగట్టుకు చేరుకునే సమయంలో ముఖ్యంగా రోడ్డు ఇరువైపులా జాగ్రత్తగా నడుస్తూ, వాహనాలను గమనిస్తూ తమ గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఎలాంటి రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోకుండా జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలో బాగంగా భక్తుల యొక్క బ్యాగులు, జెండాలు మరియు ఇతర వస్తువులపై రేడియం స్టిక్కర్లను అంటించారు. చీకటి సమయంలో కూడా ఈ రేడియం స్టిక్కర్లు స్పష్టంగా కనిపించడంతో వాహనదారులు దూరం నుంచే భక్తులను గమనించి తమ వాహనాల వేగాన్ని తగ్గించే అవకాశం ఉంటుంది. దీని ద్వారా రోడ్డు ప్రమాదాలను సమర్థవంతంగా నివారించవచ్చున్నారు.

### ఘోర రోడ్డు ప్రమాదం

# ముగ్గురు యువకులు మృతి

**మొదటి పేజీ తరువాయి...** జగిత్యాల కు వైపు వెళుతున్న ఎంహెచ్ 26 సి హెచ్ 5552 నెంబర్ గల సిమెంట్ లోడ్ లారీ, యువకుల ఏపీ 15 బిఎస్ 8585 రాయల్ ఎన్ఫీల్డ్ మోటార్ సైకిల్ ను అతివేగంగా ఎదురుగా వచ్చి ఢీకొనగా మోటార్ వాహనం పైన ముగ్గురు వ్యక్తులు ఎగిరిపడి అక్కడికక్కడే మృతి చెందారు. తర్వాత లారీ డ్రైవర్ లారీని అదే వేగంతో నిర్లక్ష్యంగా ఎడమవైపు తప్పతాగి లారీ యొక్క వెనుక భాగం పక్కన వెళ్తున్న ఆటోకు తగలగా ఆటోలో ఉన్న 8 మంది ఆంజనేయ స్వామి భక్తులకు కూడా గాయాలు అయినాయి. ఆటో లో ప్రయాణిస్తున్న మహారాష్ట్ర చంద్రపూర్ జిల్లా కురుపాల తాలూకా తూత్తురు గ్రామానికి చెందిన రవీంద్ర కురువాయుర్ కు తీవ్ర గాయాలయ్యాయి. అతని జగిత్యాల నుండి కరీంనగర్ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణం అయిన లారీ డ్రైవర్ మహారాష్ట్రకు చెందిన సయ్యద్ ఖాసిం బాసుమియా ఎస్ఐ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

**మృతుల కుటుంబాలను పరామర్శిం చిన మంత్రి అడ్లూరి....**

ధర్మపురి పట్టణ శివారులో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ధర్మపురి పట్టణానికి చెందిన ముగ్గురు యువకులు మరణించగా మృతుల కుటుంబాలను గురువారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన తీరును పోలీసులను అడిగి తెలుసుకున్నారు. ముగ్గురు యువకుల కుటుంబాలను మంత్రి పరామర్శించి ఓదార్చారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఆదుకుంటామని మంత్రి తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి చర్యలు తీసుకోవాలని మంత్రి పోలీసులకు సూచించారు. ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న బాధితులను మంత్రి లక్ష్మణ్ కుమార్ పరామర్శించారు.

# వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నాం

**-టిజి ఎన్పిడిసిఎల్ ఎస్ఈ సుదర్శనం**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 2 :** వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని జగిత్యాల టిజి ఎన్పిడిసిఎల్ ఎస్ఈ సుదర్శనం అన్నారు. గురువారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 99రోజుల ప్రగతి ప్రణాళిక లో భాగంగా జగిత్యాల రూరల్ మండలం గుల్లపేట గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఎస్ఈ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ శాఖ ద్వారా ప్రజలకు అందుతున్న ప్రభుత్వ పథకాలు 200యూనిట్లు ఉచిత విద్యుత్ గృహజ్యోతి,అగ్రికల్చర్ సర్వీసులకు కేవలం రోజుకు 1రూపాయికే నిరంతర విద్యుత్తు అందిస్తున్నామని తెలిపారు. గత నెల విద్యుత్ నియంత్రణ మండలి ఆమోదించి అందిస్తున్న కేవలం ఎస్ఎల్సి చార్జ్ కడితే 1కి.మీలోపు లైన్లు, ట్రాన్స్ఫార్మర్లు ఉచితంగా అందిస్తున్నామని, ఏప్రిల్ 1వ తేదీ నుండి విద్యుత్ ప్రమాదాల వల్ల 5లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా 8లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని తెలిపారు. ప్రజలందరూ విద్యుత్ పరికరాలతో జాగ్రత్తగా ఉండాలని ముఖ్యంగా ఈ వేసవిలో ఇనుప కూలర్లు ఎర్తింగ్ చేయించి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని, ఎటువంటి విద్యుత్ సమస్యలు ఉన్న 1912 టోల్ ఫ్రీ నంబరు కి ఫిర్యాదు. చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల్ డివిజనల్ ఇంజనీర్ గంగారం, సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి ఉత్సవాలు

**-ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు**
**-ఆలయాలలో అన్నప్రసాద కార్యక్రమాలు**
**-హన్మన్ చాలిసా పారాయణం చేసిన భక్తులు**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఏప్రిల్ (02) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదూర్ , తిమ్మపూర్, తిమ్మాపూర్ తండ, ఫకీర్ కొండాపూర్,యామపూర్,వేములకుర్తి, బర్దిపూర్,ములరాంపూర్,ఎర్దండి, కోమటి కొండాపూర్,కేశాపూర్, కోజన్ కొత్తూర్, అమ్మకపెట్,డబ్బ,ఇబ్రహీంపట్నం, ఎర్రాపూర్ గ్రామలలో గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా అలాయలలో జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి.అలయ అభివృద్ధి కమిటీ, గ్రామ అభివృద్ధి కమిటీ, అంజనేయస్వామీ దిక్ష స్వాములు అధ్వర్యంలో పంచామృత అభిషేకం, భక్తుల సౌకర్యం కోసం అన్నిఏర్పాట్లు చేశారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పుజలు నిర్వహించారు. అంజనేయస్వామీ దిక్ష పరులు స్వామి వారి చిత్రపటాన్ని ఊరేగింపుచేసి హన్మన్ చాలిసా పారాయణం చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో అలాయ అర్చకులు,అయాగ్రామల సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు,అలయ కమిటీ సభ్యులు,గ్రామఅభివృద్ధి కమిటీ సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభలు




**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఏప్రిల్ (02) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా జగిత్యాలజిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదూర్, తిమ్మపూర్, తిమ్మపూర్ తండ,ఫకీర్ కొండాపూర్, యామపూర్, వేములకుర్తి, బర్దిపూర్, ములరాంపూర్,ఎర్దండి, కోమటికొండా పూర్, వర్షకొండ, డబ్బ,ఎర్రాపూర్, ఇబ్రహీంపట్నం, కేశాపూర్,కోజన్ కొత్తూర్ గ్రామ పంచాయతీ కార్యలయం అవరణంలో ఆయా గ్రామల సర్పంచుల ఆధ్వర్యంలో గురువారం గ్రామ సభలు నిర్వహించారు.గ్రామాల అభివృద్ధికి పక్క ప్రణాళికలతో పాటు అన్ని శాఖల అధికారులసమీక్ష కృషితో పంచాయితీలు అభివృద్ధి పథంలో పయనించేలా కృషి చేయాలని కోరారు.ప్రజలకు ఇందిరమ్మ ఇల్లులు, కరెంటు సమస్యలు, రోడ్డు భద్రత, లైబ్రరీ ఏర్పాటు, రాబోయే వర్షకాలం నాటికి సేంద్రియ ఎరువులు వేసి పండించే పంటలపై అవగాహన, ఎండాకాలం లో మంచినీటి సమస్య రాకుండా చూసుకోవాలని, కొత్త ఇల్లు కట్టుకున్న వారికి ఇంటి నెంబర్లు ఇవ్వాలని,గ్రామసభలో చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామసభల ప్రత్యేక అధికారులు,ఆయా గ్రామాల సర్పంచులు,ఉపసర్పంచ్ లు,వార్డుల సభ్యులు, నాయకులు ,మహిళ సంఘుల సభ్యులు ,వివిధశాఖల అదికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దేవతను ధ్వంసం చేసిన దుండగులు

**- వర్షకోండలో నల్ల పోచమ్మ విగ్రహం ధ్వసం**
**- బంగారం,వెండి నగల అపహరణ**
**- పోలీసులకు ఫిర్యాదు చేసిన స్థానికులు**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఏప్రిల్ (02) :** రోజురోజుకు ఆలయాల పైన దుండగుల అరాచకాలు పెరిగి ఆలయ విగ్రహాలను ధ్వంసం చేస్తూ బంగారు ,వెండి ఆభరణాలను అపహరించి సొమ్ము చేసువటమే పనిగా పెట్టుకున్న దుండగులు గ్రామ దేవత ఆలయాలను సైతం వదిలిపెట్టడం లేదు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామంలో నల్ల పోచమ్మ ఆలయంలో పోచమ్మ విగ్రహం ధ్వంసం చేయడంతో పాటు, దొంగతనం జరిగిన కథనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మార్చి 29 న మధ్యాహ్నం 12 గంటల సమయంలో నల్ల పోచమ్మ గుడికి పూజ కార్యక్రమాల అనంతరం గుడికి తాళం వేసి వచ్చి, మరల గురువారం ఉదయం 08 గంటలకు పూజ నిమిత్తం వెళ్లగా గుడి తలుపులు పగలగొట్టి, గుడి లోపల గల నల్ల పోచమ్మ దేవత విగ్రహం కింద పడి ఉండగా, కొంతమేర అట్టి విగ్రహం ధ్వంసం అయి ఉంది. అట్టి విగ్రహం పైన గల బంగారు మరియు వెండి నగరాలను గుర్తుకు తెలియని వ్యక్తులు దొంగలించినట్లు గ్రామానికి చెందిన తాండ్ర పేద్దు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఇబ్రహీంపట్నం ఎస్ ఐ నవిన్ కుమార్ తెలిపారు.

# హనుమాన్ దీక్ష చేపట్టిన మహమ్మద్ యూసుఫ్



**చురకలు విలేకరి,మల్యాల, ఏప్రిల్ 2 :** అన్ని మతాలు సమాన మేనని కులమత ప్రాంతాల భేదాలు లేకుండా అందరూ అన్నదమ్ముల కలిసి ఉండాలని ఓ ముస్లిం హనుమాన్ దీక్ష చేపట్టాడు.జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం పూడూరు గ్రామానికి చెందిన మహమ్మద్ యూసుఫ్ 10రోజుల క్రితం 11 రోజుల హనుమాన్ దీక్ష తీసుకున్నాడు.నేడు జయంతి సందర్భంగా కొండగట్టుకు వెళ్లి దీక్ష విరమిస్తానని చెప్పాడు. గత సంవత్సరం అయోధ్య వెళ్లి తిరిగి వస్తుండగా యాక్సిడెంట్ కావడంతో త్రుటిలో యూసఫ్ ప్రాణాలతో బయట పడ్డాడు దీంతో శ్రీరాముని దయతోనే తాను ప్రాణాపాయం నుండి తప్పిందని భావించి ఈ సంవత్సరం హనుమాన్ దీక్ష చేపట్టినట్లు తెలిపాడు. 11 రోజుల్లో నియమనిష్టలతో దీక్ష చేపట్టిన తను జయంతి నాడు మాల విరమణ చేయనున్నాడు. మతాలకతీతంగా ఓముస్లిం వ్యక్తి మాల ధారణ చేయడంతో మండల వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు అభినందిస్తున్నారు.

# ఇండియన్ టైగర్స్ యూత్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఏప్రిల్ (02) :** జగిత్యాల జిల్లా మెట్పల్లి పట్టణంలోని దుబ్బవాడలో గోల్ హనుమాన్ అలయం వద్ద గురువారం హన్మాన్ జయంతి సందర్భంగా ఇండియన్ టైగర్స్ యూత్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ చెశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు మణితేజ, గోపాల్, హనుమంతు,రఘు,కిషోర్,రవి,రాజేష్, రణధీర్, రామకృష్ణ, ప్రశాంత్, వినీత్, అజయ్, మణిదీప్,మధు, జయకృష్ణ, శ్రీహరి, రాజేష్,రాహుల్, బద్రి, సుజిత్, నితిన్, మనోజ్,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలే లక్ష్యం

**-16వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బలిజ పద్మ రాజారెడ్డి**



**చురకలు ప్రతినిధి కోరుట్ల ఏప్రిల్ 02 :** వార్డులోని ప్రతి అర్హుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చేయడం తమ ప్రధాన లక్ష్యమని 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బలిజ పద్మ రాజారెడ్డి తెలిపారు గురువారం కోరుట్ల మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో వార్డు సభను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మున్సిపల్‌కమిషనర్ రవీందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు మంజూరు చేయడం నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వివరించారు.సభలో ప్రజల నుండి వచ్చిన వినతులను త్వరితగతిన పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు అలాగే పారిశుధ్యంపై నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పొట్ట సురేందర్ వార్డు ఆఫీసర్ జగదీశ్వర్ ఆర్ పి పావని కాంగ్రెస్ పార్టీ నాయకులు వార్డు ప్రజలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# న్యూ విజన్ కాన్వెంట్ స్కూల్ 15వ వార్షికోత్సవం

**-విద్యార్థుల అభ్యున్నతి కోసం న్యూ విజన్ స్కూల్ పనిచేస్తుంది**
**-న్యు విజన్ స్కూల్ కరస్పాండెంట్ గుమ్మల తిరుపతి**



**చురకలు ప్రతినిధి,ఇబ్రహీంపట్నం , ఏప్రిల్ 2 :** విద్యార్థుల అభ్యున్నతే లక్ష్యంగా, విద్యార్థుల అభ్యున్నతి కోసం న్యూ విజన్ కాన్వెంట్ స్కూల్ పనిచేస్తుందని,ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని పట్టుదలతో చదవడం ద్వారా మంచి భవిష్యత్తును నిర్మించుకోవచ్చునని న్యు విజన్ స్కూల్ కరస్పాండెంట్ గుమ్మల తిరుపతి అన్నారు. గురువారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేముల కుర్తి గ్రామంలో శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో న్యు విజన్ కాన్వెంట్ స్కూల్ 15వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.జ్యోతి ప్రజ్వలన అనంతరం.చిన్నరులు దేశభక్తి ,దైవభక్తి తదితర సాంస్కృతిక నృత్యాలు చేసి ఆకట్టుకున్నారు.అనతరం విద్యార్థులను గ్రామ సర్పంచ్ తరి రామానుజం, ఉపసర్పంచ్ బర్మ మల్లయ్య ,గ్రామం లోని పలువురు నాయకులు ప్రముఖులు మెమోంటోలు అందించి ప్రశంసించారు .పాఠశాల స్థాయిలోనే స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకోవడం, క్రమశిక్షణతో కూడిన అధ్యయనం, నైపుణ్యాభివృద్ధి ద్వారా విద్యార్థులు విజయం సాధించగలరని సుచించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం వ్యవసాయ అధికారి అకు రాజ్ కుమార్,యామాపూర్ సహకార సంఘం మాజీ చైర్మన్ అంకతిరాజన్న, నాయకులు సున్నం సత్యం,దేశెట్టి రాజరెడ్డీ, పెంట లింబద్రి, అభివృద్ధి కమిటీ చైర్మన్ గుమ్మల గంగన్న, అలయకమిటీ చైర్మన్ కోబ్బజి లక్ష్మీనర్సయ్య న్యువిజన్ స్కూల్ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# రాజక్కపల్లిలో ప్రజాపాలన,ప్రగతి ప్రణాళిక గ్రామసభ



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఎప్రిల్ 02 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం రాజక్కపల్లె గ్రామంలో ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా గురు వారం గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ దోరిశెట్టి మల్లేశం అధ్యక్షతన జరిగిన గ్రామసభలో పలు అభివృద్ధి,సంక్షేమ కార్యక్ర మాలపై చర్చించారు.సర్పంచ్ మాట్లాడుతూ, గత రెండున్నరేళ్ళ కాలంలో గ్రామాని కి వచ్చిన ప్రభుత్వ పథకాలను, ప్రయోజనాలను వివరించారు. పింఛన్లు, రైతు భరోసా, కల్యాణ లక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాల లబ్ధిదారుల వివరాల ను వెల్లడించారు. ఆడబిడ్డ గౌరవ పథకం అమలు ద్వారా గ్రామంలో మహిళల భద్రతకు ప్రాధాన్యతనిచ్చినట్లు తెలిపారు.గ్రామంలోని కాలనీలకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వడానికి కొత్త పేర్లు నిర్ణయించినట్లు, ఇందులో భాగంగా ఎస్సీ కాలనికి జనతానగర్ కాలని ఇతర కాలనీలకు శివాజీ నగర్, శాంతి నగర్ పేర్లను ప్రకటించిన ట్లు సభలో పేర్కొన్నారు.తాను సర్పంచ్ గా ఎన్నికైన మూడు నెలలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను సర్పంచ్ మల్లేశం వివరించారు. ఎస్టీ కాలనికి 25 కేవీఏ డిటిఆర్ఏర్పాటు, బావికి కొత్త మోటార్ ఏర్పాటు, ఒడ్డెరకాలనికిపైప్‌లైన్ నల్ల ఫిట్టింగ్ పనులు,క్రషర్స్ ద్వార గ్రామ పంచాయతీకి సంవత్సరానికి రూ.2 లక్షలకు పైగా ఆదాయం వచ్చే విధంగా చర్యలు,చెరువు కట్టపై చెట్ల తొలగింపు,రాకపోకలకుసౌలభ్యం, రోడ్ల పక్కన ముల్ల పొదల తొలగింపు,మిషన్ భగీరథ అవుట్ లెట్ మరమ్మతులు, పోచమ్మ గుడి వద్ద రోడ్డుపక్కన మొరంపోయడం, నర్సరీకిపోల్స్ ఫెన్సింగ్ ఏర్పాటు, స్మశాన వాటి కను శుభ్రపరచడం,అభివృద్ధి చేయడం, వనవాటిక అభివృద్ధిలేబర్ కార్డుల మంజూరు వారానికి ఒకసారి గ్రామ శుభ్రత కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులుప్రజలు,పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం సాధనకు కృషి చేయాలి

**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 2 :** మహనీయులను ఆదర్శంగా తీసుకొని సామాజిక న్యాయం సాధనకు కృషి చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టరేట్లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గొప్ప సామాజిక విప్లవకారుడిగా, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహానేతగా నిలిచారని తెలిపారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం నేటికీ ప్రతి ఒక్కరికి మార్గదర్శకంగా ఉంటుందన్నారు. ప్రస్తుత సమాజంలో కూడా అసమానతలు తొలగించి, ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పించాలంటే మహనీయుల ఆశయాలను ఆచరణలో పెట్టడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. యువత సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం నుండి స్ఫూర్తి పొందుతూ సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ధైర్యం, నిబద్ధత, సామాజిక బాధ్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిచ్చేదిగా ఉండటంతో పాటు సమాజంలో మార్పు తీసుకురావడానికి దోహదపడిందని అన్నారు. ప్రభుత్వం వెనుకబడిన వర్గాల అభివృద్ధికి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, వాటిని సక్రమంగా వినియోగించుకుని ప్రజలు అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. మహనీయుల ఆశయాలను అందరూ కలసికట్టుగా అమలు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.సి అభివృద్ధి అధికారి జి. సునీత, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ హకీమ్, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్, గౌడ సంఘ ప్రతినిధులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ కుల సంఘాల ప్రతినిధులు, ఇతర ప్రజా ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భక్తాంజనేయ స్వామి ఆలయానికి ప్లేట్స్ గ్లాసుల వితరణ



**చురకలు, విలేఖరి,వెల్గటూర్,ఏప్రిల్ 2 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం భక్తాంజనేయ స్వామి ఆలయానికి గ్రామానికి చెందిన దాతలు రామగుండం సంతోష్ కవిత దంపతులు ఆలయ అవసరాల నిమిత్తం 200 స్టీల్ ప్లేట్లు, 50 గ్లాసులను విరాళంగాఅందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ మేరుగు నరేశ్ గౌడ్, కమిటీ సభ్యులకు గురువారం ఈ వస్తువులను ఆలయ ప్రాంగణంలో గ్రామస్థుల సమక్షంలో అందజేశారు.దాత సంతోష్‌ను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి,స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేరుగు మురళీ గౌడ్, వార్డ్ సభ్యులు గుండాటి సందీప్ రెడ్డి, నక్క సురేష్, ఎనగందుల నరేష్, బండమీది గోపి, సాగని శ్రీనివాస్, గుమ్ముల మల్లేష్, గుమ్ముల అజయ్, మూగల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


## 50 వార్డుల్లో వార్డు సభలు నిర్వహణ



**చురకలు విలేకరి,జగిత్యాల,ఏప్రిల్ 2 :** ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 50 వార్డుల్లో వార్డు సభలు విజయవంతంగా నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ హెచ్.ఎం.స్పందన తెలిపారు. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పర్యవేక్షణలో, ఎమ్మెల్యే డా.సంజయ్ సహకారంతో, మున్సిపల్ చైర్పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, వార్డు స్థాయి సమస్యలను గుర్తించి పరిష్కరించడం ఈ సభల ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ప్రభుత్వ పథకాల వివరాలను ప్రజలకు తెలియజేసి, లబ్ధిదారుల అభిప్రాయాలను సేకరించినట్లు వెల్లడించారు. ప్రజల నుండి వచ్చిన సమస్యలను నమోదు చేసి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ తెలిపారు.

## ఇందిరమ్మ పథకంలో ఎస్సీ,ఎస్టీలకు రూ.6లక్షల సహాయం అందించాలి

**-మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల,ఏప్రిల్ 2 :** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ పథకంలో ఎస్సీ,ఎస్టీలకు రూ.6లక్షల సహాయం అందించాలని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.గురువారం జగిత్యాల రూరల్ మండలంలోని కల్లెడ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో భాగంగా ప్రభుత్వం అన్ని వర్గాలకు రూ.5లక్షల సహాయాన్ని వివిధ దశల్లో అందిస్తుందని,దళితులు, గిరిజనుల పేదరికాన్ని గమనంలోకి తీసుకొని, 2023 కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ప్రణాళికలో హామీ ఇచ్చిన విధంగా రూ.6లక్షల ఆర్థిక సహాయం అందించాలని కోరారు.ఈ విషయమై సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసినట్లు జీవన్ రెడ్డి తెలిపారు.

# నేను బతికుండగా.. డంపింగ్ యార్డ్ పెట్టనివ్వను

**-రాజకీయాలకు అతీతంగా ఉద్యమిద్దాం**
**-స్వయంగా ముఖ్యమంత్రే.. డంపింగ్ యార్డును ప్రతిపాదించారు**
**-మూడున బంద్ విజయవంతం చేయండి**
**-హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి,హుజురాబాద్ ఏప్రిల్ 2 :** తాను బతికుండగా ఎట్టి పరిస్థితుల్లోనూ డంపింగ్‌యార్డ్ పెట్టనిచ్చే ప్రసక్తి లేదని,ఎంతవరకైనా పోరాటానికి సిద్ధమని, ప్రభుత్వ వెంటనే డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని,రాజకీయాలకు అతీతంగా డంపింగ్ యార్డ్ పై ఉద్యమించాలని, ఈ నెల మూడున జరిగే హుజురాబాద్ బంద్ విజయవంతం చేయాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు.గురువారం ఆయన సిరిసపల్లి సమీపంలోని డంపింగ్‌యార్డ్ ప్రతిపాదిత స్థలాన్ని బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ..వరంగల్ కరీంనగర్ ప్రాంతాల నుండి హుజురాబాద్ కు ఎలా చెత్తను తరలిస్తారని ప్రశ్నించారు. డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నానని,ఇది ప్రజల జీవిత సమస్య అని,నిజంగానే ఇక్కడ డంపింగ్ యార్డ్ ఏర్పాటయితే ప్రజలు ఊపిరి పీల్చుకోవడం కూడా కష్టమవుతుందని, వాతావరణం,నీరు కలుషితం అవుతుందని,రైతులు మహిళలు పిల్లలు ఇబ్బందులు పడతారని,పశుపక్షాదుల ఉనికి సైతం ప్రశ్నార్థకమవుతుందని, పర్యావరణం దెబ్బతింటుందని, ప్రజలు ముక్తకంఠంతో డంపింగ్ యార్డ్ వద్దని కోరుకుంటున్నారని అన్నారు. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రికి డంపింగ్ యార్డ్ వద్దని,హుజురాబాద్ ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని దండం పెట్టి చెప్పానని ఆయన తెలిపారు."నాపైకోపం ఉంటే నన్ను ఉరి తీయండి..జైలుకు పంపండి..కానీ నా నియోజకవర్గ ప్రజలను ఇబ్బంది పెట్టద్దు.. హుజురాబాద్ గడ్డ పోరాటాల అడ్డ.. నాడు తెలంగాణ రాష్ట్ర సాధనలో హుజురాబాద్ కమలాపూర్ ప్రాంతం కీలకపాత్ర పోషించింది.ఈ ప్రాంతానికి పోరాటాలు కొత్త కాదు" అని ఆయన ఉద్వేగంగా అన్నారు.

**స్వయంగా ముఖ్యమంత్రే ప్రతిపాదించారు**

హుజురాబాద్లో డంపింగ్ యార్డును స్వయంగా ముఖ్యమంత్రి ప్రతిపాదించారని,అయన 26.07.2024న వరంగల్ జిల్లాలో పర్యటనకు వచ్చినప్పుడు డంపింగ్ యార్డ్ ను ప్రకటించారని ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను ఆయన ఈ సందర్భంగా చదివి వినిపించారు.డంపింగ్ యార్డ్ రద్దు విషయంపై తాను ముఖ్యమంత్రికి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లకు ఇటీవల అసెంబ్లీలో లేఖలు అందజేశానని,ఆయన వివరించారు.గతంలో తమ ప్రభుత్వంలో ఉత్తర్వులు డంపింగ్‌యార్డు కోసం ఇచ్చినట్లుగా జరుగుతున్న ప్రచారాన్ని అయన తీవ్రంగా ఖండించారు. అలాంటి దుష్ప్రచారాన్ని నమ్మవద్దని, గతంలో తాను ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు కానీ,అలాగే నాటి సిర్సపల్లి గ్రామ పంచాయతీ కానీ,నాటి హుజురాబాద్ మున్సిపల్ కార్యవర్గం కానీ ఎలాంటి లేఖ రాసినట్టు,సంతకం చేసినట్టు నిరూపించినా..ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి రాజకీయాల నుండి శాశ్వతంగా తప్పుకుంటానని,ఎమ్మెల్సీకి సంతకం పెట్టేందుకు ఎలాంటి అధికారం ఉండదని స్పష్టం చేసారు.

**7, 8 తేదీల్లో దీక్ష చేస్తా**

డంపింగ్ యార్ హుజురాబాద్ ప్రజలందరి జీవన్మరణ సమస్య అని, ఒకవేళ ప్రభుత్వం ప్రకటనను వెనక్కి తీసుకోకపోతే, డంపింగ్ యార్డ్ ను రద్దు చేయకపోతే తాను ఈనెల 7,8 తేదీలలో స్వయంగా జేఏసీ శిబిరంలో దీక్షలో పాల్గొంటానని,7న ఉదయం 10 గంటల నుండి 8వ తేదీన సాయంత్రం 5 గంటల వరకు దీక్ష చేస్తానని అయన వెల్లడించారు.ఆ లోపే ప్రభుత్వం నుండి అనుకూలమైన ప్రకటన వస్తుందని ఆశిస్తున్నానని ఆయన స్పష్టం చేశారు.

**3న బంద్ విజయవంతం చేయండి**

డంపింగ్ యార్డు ఏర్పాటు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ..ఈ 3న బంద్ నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తెలిపారు.బంద్‌ను అడ్డుకోవాలని పోలీసు అధికారులు ప్రయత్నం చేయవద్దని,పోలీసులు వందలాది మంది ఉంటే హుజురాబాద్‌లో లక్ష మంది ప్రజలు ఉన్నారని,ప్రజా పోరాటాన్ని ఎవరు ఆపలేరని ఆయన స్పష్టం చేశారు.హుజురాబాద్లో మూడో తేదీన బంద్ శాంతియుతంగా జరుగుతుందని బంద్ విషయాన్ని పోలీసు అధికారులతో కూడా చర్చించి సహకరించాలని కోరానని,డంపింగ్ యార్డ్ ఏర్పాటయితే పోలీసులకు కూడా ఇబ్బంది జరుగు తుందని ఆయన అన్నారు.బిఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపి సిపిఐ సిపిఎంతో పాటు అన్ని పార్టీలు స్వచ్ఛంద సంస్థలు అన్ని వర్గాలు బందులో పాల్గొనాలని,ప్రజలు డంపింగ్‌యార్డ్ అంశంపై సీరియస్‌గా ఉన్నారన్న సంకేతం ప్రభుత్వానికి వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. హుజురాబాద్ బంద్ విషయమై ఇప్పటికే వ్యాపార వర్గాలతో తాను చర్చించానని, అత్యవసర సేవలైన దవాఖానాలు మెడికల్ షాపులు తప్ప మిగతావి అన్ని బంద్ పాటించాలని,అందరూ రాజకీయాలకు అతీతంగా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నిజానికి నాలుగో తేదీన బంద్ పట్టిద్దామని అనుకున్నామని కానీ తనను సిఐడి విచారణకు హాజరుకావాలని చెప్పినందున చట్టాన్ని గౌరవించే ఉద్దేశంతో తాను మూడో తేదీన నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గత పన్నెండు రోజులుగా జెఏసి ఆధ్వర్యంలో నిరసనలు,ఉద్యమం జరుగుతోందని ప్రభుత్వం స్పందిస్తుందని ఆశించమని కానీ ఇప్పటి వరకు స్పందించకపోవడం విచారకరమని అయన అన్నారు.

**డంపింగ్ యార్డుకు టెండర్లు వేయొద్దు**

డంపింగ్ యార్డ్ కం వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ కాంట్రాక్ట్ పనులకు ప్రైవేటు కంపెనీలు ఏవి కూడా టెండర్ వేయొద్దని,వేస్తే తప్పకుండా పనులను అడ్డుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.హైదరాబాద్ జవహర్ నగర్ లోనూ ఇలాగే ప్లాంట్ పెడితే ప్రస్తుతం అక్కడ జనాలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయాన్ని స్వయంగా అందరూ చూస్తున్నారని, ఎమ్మెల్యే మల్లారెడ్డి కూడా ప్రజలు పడుతున్న ఇబ్బందులు చెప్పారని, అక్కడ ప్రస్తుతం ఏమీ చేయలేని పరిస్థితి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమాలో బి ఆర్ ఎస్ నాయకులు ఇరుమళ్ల సురేందర్ రెడ్డి,కౌన్సిలర్లు గందె శ్రీనివాస్,వర్ధినేని రవీందర్ రావు, సిర్సపల్లి సర్పంచ్ పోల్సాని రామారావు, రాజపల్లి సర్పంచ్ కట్కూరి మల్లారెడ్డి, విడుపు అనురాగ్,మారేపల్లి సుశీల, కొండ్ర నరేష్,తలకొక్కుల హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిజన్ కార్మికులకు ఎపిఎస్ఈబి సర్వీస్ రూల్స్ అమలు చేయాలి

**-ఆర్టిజన్స్, అన్ మ్యాన్ కార్మికుల ధర్నా**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 2 :** తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్, ఆన్ మ్యాన్ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం పెద్దపల్లి ఎస్ఈ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా సందర్భంగా జేఏసీ జిల్లా చైర్మన్ మల్ల కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టిజన్స్ కార్మికులకు స్టాండింగ్ ఆర్డర్ రద్దు చేసి ఏపీఎస్ఈబి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని,ఆన్ మ్యాన్ కార్మికులను ఆర్టిజన్స్ గా గుర్తించి సంస్థలో విలీనం చేసుకోవాలని, మీటర్ రీడర్స్ మిగిలి ఉన్న పీస్ రేటు కార్మికులు అందరికీ (జీ ఓ 11)ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే డివిజన్ పరిధిలో రెండుసార్లు సర్కిల్ ఆఫీస్ ముందు వంట వార్పు నిర్వహించి నిరసన తెలిపిన యాజమాన్యం నుండి ఏలాంటి స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం తక్షణమే మా డిమాండ్లను నెరవేర్చకపోతే ఈ నెల 7 న టీజీఎన్పీడిసిఎల్ కంపెనీ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. అప్పటికి యాజమాన్యం స్పందించకుంటే ఈనెల 8 నుంచి నిరవధిక సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ఆందోళనలో ఆర్టిజన్ జేఏసీ జిల్లా చైర్మెన్ మల్ల కిషన్ రెడ్డి, ఎల్లయ్య, దాసరి కోటి, గోపతి తిరుపతి, ఆది కొండల్, రాపోలు సురేష్, ఖలీం, భాస్కర్, ఆన్ మ్యాన్ జిల్లా అధ్యక్షులు ఇరుగురాల రమేష్, వెంకటేష్, హాజర్, తదితరులు పాల్గొన్నారు.

# సెంటినరీ కాలనీలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (రామగిరి)ఏప్రిల్ 2 :** బహుజనుల ఆత్మగౌరవం కోసం, పీడిత, తాడిత ప్రజల కోసం జీవితాంతం పోరాడిన మహాయోధుడు,గోల్కొండనేలిన బహజన బందూక్ మన సర్దార్ సర్వాయి పాపన్న అని మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్యగౌడ్ కొనియాడారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండల కేంద్రమైన సెంటనరీ కాలనీలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా ఆయన ఫోటోకి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ..బహుజనుల ఆత్మగౌరవం కోసం పోరాటం చేసి గోల్కొండ కోటను వశపరుచుకున్న పోరాటయోదుడు తెలంగాణ లో పుట్టడం,అందునా గౌడకులంలో పుట్టడం మనందరికీ గర్వకారణమన్నారు. ఆయన చూపిన పోరాట స్ఫూర్తితో బహుజనులందరం రాజ్యాధికారం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహానీయులు జ్యోతిరావుపూలే సావిత్రిబాయి పూలే విగ్రహ ప్రతిష్ట భూమి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 02 :** ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్లపేట గ్రామంలో మహానీయులు జ్యోతిరావుపూలే సావిత్రిబాయి పూలే గార్ల విగ్రహ ప్రతిష్టకు గురువారం భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేడిపల్లి జ్యోతి-దేవానందం,ఉపసర్పంచ్ గూడా నారాయణ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ గూడిరి కర్ణాకర్ రావు,కొండే కిషన్,మాజీ ఎంపీటీసీ సింగారపు మధు,ధర్మారావు,రవీందర్,సంతోష్,ఎల్లం,వంశీ,శంకర్,దినేష్,సంతోష్, సురేష్,రామారావు, విశాల్, దీపక్, కిరణ్, అర్జున్,తదితరులు పాలుగోన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ ఇల్లెందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 02 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో చెలిమి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసారు.ఈ చలివేంద్రాన్ని బొప్పాపూర్ సర్పంచ్ ఇల్లెందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా సంర్పంచ్ గీతాంజలి మాట్లాడుతూ ఎండ తీవ్రతను ఎక్కువగా వుండడంతో పాదచారుల దాహార్తి తీర్చడం కోసం ఈ చలివేంద్రం ఎర్పాటును అభినందించారు.ఈ కార్యక్రమంలో చెలిమి వెల్ఫేర్ సొసైటీ సభ్యులు కోల నర్సయ్య,దుంపటి వీరాచారి,జక్కుల యష్పాల్,ములుగు లక్ష్మణచారి తోట సంతోష్,బుర్రోజు బాలు,చందనం రాజు,బట్టారి సంపత్ కుమార్.మరియు ఉపసర్పంచ్ కొండపురం వెంకటరెడ్డి,కార్యదర్శి సంతోష్,దుంపటి కృష్ణమూర్తి,రాము,ల్యగల సతీష్, బొప్పాపూర్ పాలక వర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండ కాంగ్రెస్ ప్రభుత్వం

**-ప్రభుత్వ విప్ విజయ రమణారావు**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 2 :** పేద ప్రజలకు అండ కాంగ్రెస్ ప్రభుత్వం అని పెద్దపెల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ విజయ రమణా రావు అన్నారు.గురువారం ఓదెల మండలం రూపునారాయణ పేట గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా గ్రామ సభలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు .చింతకుంట విజయరమణ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ



విప్ ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టత్మకం గా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రూపునారాయణపేట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,500/- రూపాయలకు గ్యాస్ సిలిండర్, సన్నరకం వడ్ల కొనుగోలు 500 బోనస్, చేయూత పెన్షన్లు,200 యూనిట్ల ఉచిత విద్యుత్,కళ్యాణలక్ష్మి /షాది ముబారక్ చెక్కులు,కొత్తరేషన్‌కార్డులు అందించడం జరుగుతుంది అలాగే నూతన పథకాలు ఇందిరామ్మ కుటుంబ జీవిత బీమా ద్వారా ఆర్థిక సహాయం, ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం కల్పించడం జరుగుతుంది.దివ్యంగులైన ఇంటర్మీడియట్ విద్యార్థులకు రెట్రో ఫిట్టేడ్ మోటరైజ్డ్ వాహనలు పంపిణి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను చేరవేసేలా ప్రభుత్వ కృషి చేస్తుందని అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి అవగాహనా కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ఎంపీడీఓ,ఏడి మరియు గ్రామ సర్పంచ్,బొంగోని రమ శ్రీనివాస్, ఉపసర్పంచ్ జిలుక స్వప్న సంతోష్, మరియు మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డు స్థల మార్పిడికి కృషి చేస్తున్నాం

**-ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి లేదు**

**-కౌశిక్ రెడ్డిని భర్తరఫ్ చేయాలి**

**-కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 2 :** అసెంబ్లీ సాక్షిగా మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పట్ల కౌశిక్ రెడ్డి వివక్ష చూపించడం దారుణమని, దళిత సామాజిక వర్గానికి చెందిన నాయకుని పట్ల కౌశిక్ రెడ్డి ప్రవర్తించిన తీరు సభ్య సమాజం తలదించుకునేలా ఉందని వెంటనే కౌశిక్ రెడ్డిని ఎమ్మెల్యే పదవి నుంచి భర్తరఫ్ చేయాలని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ డిమాండ్ చేశారు.హుజూరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురు వారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కొద్ది రోజులుగా కౌశిక్ రెడ్డి అరాచకాలు ఎక్కువ అయ్యాయని తన ప్రవర్తన రాష్ట్రం మొత్తం చూసిందని, ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదని, ఆయన వెంటనే కడియం కు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో గవర్నర్ ను, కులాలను, మత విద్వేషాలు రెచ్చగొట్టేలాగా మాట్లాడడం, జర్నలిస్టుల ను,వ్యాపారస్తులను బెదిరించడం, కొట్టడం,రైతులను తిట్టడంలాంటి పనులు చేశారని తీవ్రంగా విమర్శిం చారు. ప్రజలు ఎమ్మెల్యేను ఇంకెంత కాలం భరించాలి అనే విధంగా ఉన్నారని అన్నారు.ప్రభుత్వంలో ఉన్న మంత్రికి సంబంధించిన కంపెనీలపై సీబీసీఐడి విచారణ వేశామంటేనే మా పార్టీ ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో హుజూరాబాద్ మున్సిపల్ చైర్మన్ సుహాసిని,కౌన్సిలర్లు,మండల,పట్టణ అధ్యక్షులు,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

**డంపింగ్ యార్డును వేరే చోటికి మార్చుతాం**

డంప్‌యార్డ్‌పై ఇప్పటికే అధికారు లకు పూర్తి సమాచారం అందించామని ,త్వరలో అఖిలపక్ష నేతలతో సీఎం రేవంత్ రెడ్డినీ కలుస్తామని ప్రజలకు హాని చేసే ఏ కార్యక్రమం ప్రభుత్వం తీసుకోదని మరోసారి స్పష్టం చేశారు. హుజూరాబాద్ నియోజకవర్గ భవిష్యత్ మాకు ముఖ్యమని ఇప్పటికే మంత్రులకు ఈ విషయంపై పలుమార్లు పూర్తి నివేదిక అందజేశామని,దీని రద్దుకు మా వంతు కృషి చేస్తామని అన్నారు. డంపింగ్‌యార్డ్ విషయంలో కావాలని కౌశిక్ రెడ్డి తనపై ఉన్న సీబీసిఐడి కేసు నుండి డైవర్షన్ కోసం కొత్త డ్రామా మొదలు పెట్టాడని ఎద్దేవా చేశారు. విచారణ 4తేదీ ఉందని దానికి ముందు బంద్ పిలుపు ఇవ్వడం,విచారణ తర్వాత దీక్షలో కూర్చుంటానని అనడం వెనుక రాజకీయ లబ్ధిస్పష్టంగా అర్థం అవుతుం దని అన్నారు.వరంగల్ మీటింగ్‌లో చొప్పదండి మీటింగ్‌లో సీఎం అనని మాటలను అన్నట్టుగా సోషల్ మీడియా లో కౌశిక్ రెడ్డి ప్రచారం చేస్తున్నాడని అన్నారు. 2022లోనే డంప్ యార్డ్ ప్రతిపాదన వచ్చినప్పుడు ఎమ్మెల్సీగా ఉన్న కౌశిక్ రెడ్డి అప్పుడు సైలెంట్‌గా ఉండి ఇప్పుడు మాట్లాడడం,ధర్నా చేస్తా అనడం రాజకీయకోణం లేదా అని ప్రశ్నించారు .ఎవరెన్ని చెప్పినా డంప్ యార్డ్ వేరే స్థలానికి మార్చడం కాంగ్రెస్ తోనే సాధ్యమని తెలిపారు.

**దళిత వ్యతిరేకి కౌశిక్ రెడ్డి**

దళిత బంధు విషయంలో అప్పుడు ఎమ్మెల్సీ గా,విప్ గా ఉన్న కౌశిక్ రెడ్డి పూర్తి స్థాయిలో ఎందుకు దళిత బంధు ఇవ్వలేదని, చంపినోడే సంతాప సభ పెట్టినట్టు దళిత బంధు విషయంలో అబద్ధాలు మాట్లాడుతున్నాడని అసలు దళిత బంధు ఆపింది ఆయనే అని, ఆ పథకాన్ని ఓట్లకోసం వారిని వాడుకున్నారని నిజంగా వారి అభ్యున్నతికి పాటు పడాలనే ఉద్దేశ్యం ఉంటే కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీగా ఉన్నప్పుడే ఇచ్చే వాడని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళిత బంధు లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో ఇస్తున్నామని ఓట్ల కోసం కాకుండా వారి అభ్యున్నతికి పాటు పడుతున్నామని అన్నారు.

**చివరి ఆయకట్టు వరకు నీరందిస్తాం**

రైతుల అవసరాల దృష్ట్యా సాగునీటి విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగనీయమని వారి కోరిక మేరకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని,దీనిపై ఇప్పటికే రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళగా వారు సానుకూలంగా స్పందించారని అన్నారు. రైతులెవరూ అధైర్యపడవద్దని సూచించారు.

# పెళ్లి వేడుకకు హాజరైన ఎమ్మెల్యే కవ్వంపల్లి దంపతులు

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఏప్రిల్ 02 :** శాతవాహన పట్టణాభివృద్ధి సంస్థ (సుడా) చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కూతురు వివాహానికి మానకొండూర్ శాసనసభ్యులు, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా.కవ్వంపల్లి సత్య నారాయణ సతీసమేతంగా హాజర య్యారు.కరీంనగర్-జగిత్యాల మార్గంలో



గల వసుధ కన్వెన్షన్‌లో గురువారం జరిగిన ఈ పెళ్లి వేడుకకు సతీమణి, అంకిత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఎండీ డాక్టర్ కవ్వంపల్లి అనురాధతో హాజరై నూతనవధూవరులను ఆశీర్వదించారు.వీరితోపాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, తిమ్మాపూర్ మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, తిమ్మాపూర్ సీఐ సదర్‌కుమార్ తదితరులు ఉన్నారు.

# సిలువపై ప్రేమ గెలిచిన రోజు

**-నేడు గుడ్ ఫ్రైడే**

**-ప్రేమ శాంతికి నిదర్శనం క్రీస్తు బోధనలు**




**చురకలు ప్రతినిధి, మంథని,ఏప్రిల్ 2 :** మాన వాళి చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన, త్యాగ పూరితమైన ఘట్టం గుడ్ ఫ్రైడే.ఇది కేవలం ఒక మరణం గురించిన కథ మాత్రమే కాదు, నిస్వార్థమైన ప్రేమకు, క్షమాగుణానికి నిదర్శనం.రెండు వేల ఏళ్ల క్రితం, యెరూషలేము వీధులు గందరగోళంతో నిండి పోయాయి. ఏ పాపమూ ఎరుగని యేసుక్రీస్తుపై నేరాలు మోపి, ఆయనకు సిలువ మరణాన్ని ఖరారు చేశారు.సిలువ మార్గం యేసు తన భుజాలపై బరువైన సిలువను మోస్తూ గొల్గొత్తా కొండ వైపు నడిచారు. ఆయన తలపై ముళ్ల కిరీటం పెట్టారు. సైనికులు ఆయనను కొరడాతో కొడుతూ, అవమానిస్తూ ఉన్నా ఆయన నోరు విప్పలేదు. దారి పొడవునా ప్రజలు ఆయనను చూస్తూ కన్నీరు పెట్టారు. కలువరి కొండపై క్షమాపణ మధ్యాహ్నం 12 గంటల సమయంలో, ఆయనను సిలువపై ఉంచి చేతులకు, కాళ్లకు మేకులు కొట్టారు. ఆ భయంకరమైన నొప్పిలో కూడా యేసుక్రీస్తు తనను హింసిస్తున్న వారిని చూసి ద్వేషించలేదు. దేవుని ప్రార్థిస్తూ ఇలా అన్నారు: “తండ్రీ, వీరు ఏమి చేయుచున్నారో వీరికి తెలియదు; వీరిని క్షమించుము.”అపారమైన బాధలో ఉన్నప్పటికీ, తన పక్కనే సిలువ వేయబడిన ఒక దొంగ పశ్చాత్తాపం చెందగా, అతనికి పరలోక రాజ్యంలో చోటు ఉంటుందని వాగ్దానం చేశారు. ప్రకృతి స్పందన మధ్యాహ్నం మూడు గంటల సమయంలో, అప్పటివరకు వెలుగుగా ఉన్న సూర్యుడు మరుగైపోయాడు. దేశమంతటా చీకటి కమ్మింది. యేసు బిగ్గరగా కేక వేసి, “సమస్తమును సంపూర్ణమైనది” అని పలికి తన ప్రాణాన్ని వదిలారు. ఆ క్షణమే దేవాలయంలోని తెర పైనుండి క్రిందికి రెండుగా చినిగిపోయింది, భూమి వణికింది.

**దీనిని ‘గుడ్’ ఫ్రైడే అని ఎందుకు అంటారు?**

శిక్ష అనుభవించడం బాధాకరమైన విషయమే అయినా, దీనిని ‘గుడ్’ (శుభ) ఫ్రైడే అని పిలవడానికి కొన్ని ముఖ్య కారణాలు ఉన్నాయి :

ప్రేమ: దేవుడు లోకాన్ని ప్రేమించి, మనుషుల పాపాల కోసం తన కుమారుడిని బలిగా ఇచ్చాడని క్రైస్తవుల నమ్మకం.విజయం: ఇది మరణంపై విజయానికి నాంది. పాపం, మరణం యొక్క సంకెళ్లను తెంచడానికి జరిగిన త్యాగం ఇది.నిరీక్షణ: శుక్రవారం మరణం సంభవించినా, ఆదివారం ఆయన తిరిగి లేస్తారనే (ఈస్టర్) గొప్ప నిరీక్షణకు ఇది పునాది.

**ముగింపు**

గుడ్ ఫ్రైడే మనకు నేర్పే పాఠం ఒక్కటే: త్యాగం, క్షమాపణ. ఒకరిని ప్రేమించడం అంటే వారి కోసం మన స్వార్థాన్ని వదులుకోవడం అని యేసుక్రీస్తు తన సిలువ మరణం ద్వారా నిరూపించారు.మౌనంగా ప్రార్థన చేసుకుంటూ, ఆ గొప్ప త్యాగాన్ని స్మరించుకోవడమే ఈ రోజుకు మనం ఇచ్చే నిజమైన గౌరవం. మంథని నియోజకవర్గం లోని 177 చర్చిలలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు జరగనున్నాయి. క్రైస్తవులు ఎంతో భక్తిశ్రద్ధలతో చర్చిలలో ప్రార్థనలు నిర్వహించనున్నారు ఈ సందర్భంగా యేసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలను ధ్యానం చేస్తూ ఉపవాస ప్రార్థనలు నిర్వహించనున్నారు.

**ప్రేమ శాంతికి నిర్వచనం క్రీస్తు బోధనలు**

**అంకరి కుమార్,**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్**

క్రీస్తు బోధనలు ప్రేమ శాంతికి నిర్వచనాలు. ప్రపంచ శాంతి కోసం ఆయన చేసిన త్యాగం మరువలేనిది. అవమానించిన, కొరడాతో కోడుతున్నా సత్యం వైపు ఆయన నిలబడ్డారు. ప్రపంచ శాంతి కోసం ఆయన తలపై ముళ్ళ కిరీటాన్ని ధరించారు. పాపులను రక్షించడానికి ఆయన చేసినటువంటి తన నెత్తురును చిందించారు. క్రీస్తు చూపిన దారిలో ప్రశాంతమైన వాతావరణంలో ప్రతి ఒక్కరు ప్రేమతో నడవాలి. గుడ్ ఫ్రైడే వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరుగునున్నాయి. క్రైస్తవుల అభివృద్ధికి తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నిధులు కేటాయించడం చాలా ఆనందకరమైన విషయం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధికి కృషి చేయడం హర్షనీయం.



# వార్డు సభల ద్వారా ప్రజల భాగస్వామ్యానికి ప్రాధాన్యం

**-జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 2 :** వార్డు సభల ద్వారా ప్రజల భాగస్వామ్యానికి ప్రాధాన్యం ఉంటుందని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ అన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం 43వ వార్డులో నిర్వహించిన వార్డు సభ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ వాణి మాట్లాడుతూ వార్డు సభల ద్వారా ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించి, వార్డు స్థాయి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ఇవి ముఖ్య వేదికగా నిలుస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, చేయూత పింఛన్లు, రూ.500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, సన్న బియ్యం, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సందేశాన్ని చైర్పర్సన్ తెలిపారు.వార్డు స్థాయి సమస్యలపై చర్చించి,వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ హెచ్.ఎం. స్పందన, వార్డు అధికారి ప్రవళిక, అకౌంట్ ఆఫీసర్ గణేష్, టి.పి.ఓ శ్రీనివాస్, ఇతర అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజల చెంతకు

**-మున్సిపల్ వైస్ చైర్మన్ తురగ సౌజన్య**



**చురకలు విలేకరి, రాయికల్, ఏప్రిల్ 2 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా తీసుకున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ తో ప్రభుత్వ పథకాలు ప్రజల చెంతకు చేరుతాయని మున్సిపల్ వైస్ చైర్మన్ తురగ సౌజన్య అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా రాయికల్ మున్సిపల్ పరిధిలో 12 వార్డుల్లో ఆయా వార్డు కౌన్సిలర్ల అధ్యక్షతన వార్డు సభలు ఏర్పాటు చేశారు. మొదటగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశం తదుపరి తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ అనే గీతం ఆలపించి ప్రభుత్వ పథకములు ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయుత పెన్షన్స్,మహాలక్ష్మీ పథకములో భాగంగా గ్యాస్ సిలెండర్ సబ్సిడి, తడి – పొడి చెత్త వేరు చేయడం, పరిసరాల పరి శు భ్రత, ఆరోగ్యం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఇంటి పన్ను, నల్లా పన్ను, ట్రేడ్ లైసెన్స్ సకాలములో చెల్లించడం,మంచినీటిని వృధా చేయకుండా చూడడం,వన మహోత్సవము పాటు ఇతర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, తాహసిల్దార్ నాగార్జున, మండల విద్యాధికారి రాఘవులు,వార్డు కౌన్సిలర్లు మచ్చ గంగలక్ష్మి,తోపారపు స్రవంతి,పల్లికొండ గంగాధర్, పుర్రె శ్రీధర్, ఎలిగేటి దివ్య,భుక్యా రాకేష్ నాయక్,కూనారపు మానస, వేముల మౌనిక,మహేశ్వరి బత్తిని,కల్లెడ చిన్న ధర్మపురి, మున్సిపల్ మేనేజర్ వెంకటి, వార్డు అధికారులు ప్రత్యూష, హరీష్,నరేష్, ప్రశాంత్, ఫయాజ్, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్



**చురకలు ప్రతినిధి,జగిత్యాల, ఏప్రిల్ 2 :** కొండగట్టు దేవస్థానం వద్ద హనుమాన్ జయంతి సందర్భంగా టీఎన్జీవో,ట్రెసా ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసి భక్తులకు మంచినీరు, మజ్జిగ మరియు పండ్లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బి.యస్.లత ప్రారంభించి భక్తులకు మంచినీరు, పండ్లు, మజ్జిగ అందించారు,మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు టీఎన్జీవో ఉద్యోగులను మరియు ట్రెస్సా ఉద్యోగులను అడిషనల్ కలెక్టర్ బిఎస్.లత, ఆర్డీవో మధుసూదన్ లు అభినందించారు. టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి. ట్రెస్సా జిల్లా అధ్యక్షులు ఎండి. వకీల్ ల ఆధ్వర్యంలో నాయకులు, ఉద్యోగులు పాల్గొని భక్తులకు చలివేంద్రం ద్వారా సేవా కార్యక్రమాలు అందించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి.,ట్రెసా రాష్ట్ర నాయకులు కృష్ణ చైతన్య,మరియు టిఎన్జిఒ జిల్లా నాయకులు మహమూద్,సాహెద్ బాబు, రవీందర్,సుగుణాకర్,రాజేశం, ఖాజీం, మమత,శైలజ,శ్రావణి,రాణి, కరుణాకర్, విక్రమ్, శ్యామ్, అరుణ, అనురాధ, స్వరూప, సుజాత, మల్యాల, కొడిమ్యాల మండల ఉద్యోగులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు



**చురకలు ప్రతినిధి కోరుట్ల ఏప్రిల్ 02 :** హనుమాన్ జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని వాడవాడలలో ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు గురువారం పట్టణంలోని జవహర్ రోడ్ లో గల ఆంజనేయస్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు పాలేపు రాము శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఉదయం సుప్రభాత సేవ గణపతి ఆరాధన స్వస్తి పుణ్యవచనం కార్యక్రమాలతో ప్రారంభమైన పూజలు ఆంజనేయ స్వామికి ఫల పంచామృత అభిషేకం సహస్రనామాలతో పుష్పార్చన తమల పాకులతో అభిషేకం నిర్వహించారు. తదనంతరం మహాహారతి మంత్రపుష్పం తీర్థప్రసాద వితరణతో కార్యక్రమాన్ని ముగించారు మహిళలు సామూహికంగా హనుమాన్ చాలీసా దండక పారాయణాన్ని నిర్వహించారు ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వహణ కమిటీ తగిన ఏర్పాట్లు చేసింది అన్నప్రసాద వితరణ కార్యక్రమం కూడా నిర్వహించ గా భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తాటికొండ ఆంజనేయులు అల్లాడి ప్రవీణ్ చిద్రాల వినోద్ గరిపెల్లి శ్రీని వాస్ అల్లాడి మహేష్ కంటాల నవీన్ గుడిసె కోటేశ్వర్ ఏనుగందుల శ్రీనివాస్ చాద వెంకటేష్ తిరుమల నవీన్ పాల్గొన్నారు.

## స్థంభంపల్లిలో ప్రత్యేక గ్రామ సభ




**చురకలు, విలేఖరి, వెల్గటూర్,ఏప్రిల్ 02 :** 99 రోజుల ప్రజా పాలన,ప్రగతి ప్రణాళికలో భాగంగా జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం లోని స్తంభంపల్లిలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు.ఇందిరమ్మఇండ్ల లబ్ధిదారులు, కొత్త రేషన్ కార్డు లబ్ధిదారులు , గ్రామ ప్రభుత్వ పథకాల అమలు, గ్రామ అభి వృద్ధి ప్రణాళిక విషయంలో చర్చించారు.ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ భూపెల్లిరాజయ్య ఉపసర్పంచ్ యగండ్ల గంగయ్య సంబంధిత అధికారులు, గ్రామ వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## జూలపల్లిలో ప్రజాపాలన సమావేశం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 2 :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టవాడిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈరోజు గ్రామసభ జూలపల్లి సర్పంచ్ పోలుదాసరి వనితా సాయికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమాన్ పూర్ తహసిల్దార్ ముస్త్యాల వాసంతి హాజరైనారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గుమ్మడి సదయ్య అన్ని శాఖలను ఉద్దేశించి వినిపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఏఎన్ఎం అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్తలు జిపిఓ కరెంట్ లైన్ మెన్ పోలీస్ డిపార్ట్మెంట్ వారు గ్రామ ప్రజలు గ్రామ మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని అన్ని సమస్యలపై చర్చించి మాట్లాడించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్లు పెన్షన్లు రేషన్ కార్డులు కళ్యాణ లక్ష్మి సాధి ముబారక్ లాంటి లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించడం జరిగింది.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తాం

**-కోరుట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్**



**చురకలు ప్రతినిధి కోరుట్ల ఏప్రిల్ 02 :** అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని కోరుట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్ తెలిపారు గురువారం కోరుట్ల పట్టణంలోని 13వ వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వార్డు ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తులను స్వీకరించి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు గత 24 నెలల్లో ప్రభుత్వం చేపట్టిన పథకాలైన రైతుబంధు రైతు బీమా ఇందిరమ్మ ఇండ్లు మహాలక్ష్మి గృహజ్యోతి గ్యాస్ సబ్సిడీ చేయూత పింఛన్లు కళ్యాణ లక్ష్మి తదితర పథకాల ప్రయోజనాలను వివరించారు అదేవిధంగా ఇందిరా మహిళా శక్తి పథకం కింద మహిళలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నా మని తెలిపారు గత పది సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులను గుర్తించి మంజూరు చేసి రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు ఇంకా అర్హులైన వారు ఎవరైనా మిగిలి ఉంటే వారికి కూడా త్వరలోనే రేషన్ కార్డులు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి చైర్‌పర్సన్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# బి.సి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను విమర్శిస్తే ఊరుకోం

**-కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్‌పై మండిపడ్డ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు**



**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఏప్రిల్,02 :** వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌పై అసత్య ఆరోపణలు చేస్తే సహించబోమని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు హెచ్చరించారు.కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు.స్థానిక విలేకరులతో టెలిఫోన్ ద్వారా మాట్లాడిన ఆయన సంజయ్‌కు రాజ్యాంగంపై గానీ శాసనసభ నిబంధనలపై గానీ ఇప్పటికీ సరైన అవగాహన లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలనను అర్థం చేసుకుని ఉంటే, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌పై అర్థరహిత విమర్శలు చేయడని అన్నారు.సంజయ్‌కు శాసనసభ వ్యవహారాల్లో అనుభవం ఉన్న వ్యక్తులతో కొంతకాలం శిక్షణ ఇస్తే మార్పు రావచ్చేమో గానీ, ప్రస్తుతం ఆయనకు అవగాహన లోపం స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు.హరీష్ రావును కించపరిచేలా మాట్లాడారనే ఆరోపణలు చేయడం అసత్యమని, ఈ విధమైన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.గోబెల్స్ ప్రచారం,అసభ్య పదజాలం ఉపయోగించడం కల్వకుంట కుటుంబానికి అలవాటైందని తీవ్ర విమర్శలు చేశారు.శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ వంటి భారీ ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిందని,అవి నేటికీ ప్రజలకు ఉపయోగపడుతున్నాయని గుర్తుచేశారు. ఎస్సారెస్పీ,కాకతీయ కాలువ వంటి అభివృద్ధి పనులను స్వయంగా వెళ్లి చూడాలని సంజయ్‌కు సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టును దేశంలోనే అతిపెద్ద అవినీతి ప్రాజెక్టుగా అభివర్ణిస్తూ ,దాని నిర్మాణంలో జరిగిన లోపాల వల్లే అది కూలిపోయిందని ఆరోపించారు. అలాగే,టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, ఇబ్రహీంపట్నం మండలంలో సర్పంచ్ ఆత్మహత్య వంటి ఘటనలపై సంజయ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వేములవాడలో గతంలో తీసుకున్న రాజకీయ నిర్ణయాల వల్ల నియోజక వర్గం వెనుకబడిపోయిందని ప్రస్తుతం ఆది శ్రీనివాస్ నాయకత్వంలో అభివృద్ధి దిశగా సాగుతోందని అన్నారు. మరొకసారి ఆది శ్రీనివాస్ పై విమర్శలు చేస్తే సహించబోమని జువ్వాడి కృష్ణారావు స్పష్టం చేశారు.

# సకాలంలో స్పందించిన పోలీసులు

**-ఎల్.ఎమ్.డి వద్ద వివాహిత ఆత్మహత్యాయత్నం భగ్నం**

**చురకలు క్రైమ్ ప్రతినిధి, కరీంనగర్, ఏప్రిల్ 02 :** కరీంనగర్ ఎల్.ఎమ్.డిడ్యామ్‌పరిసరాల్లోఆత్మహత్యకు ప్రయత్నించిన ఓ వివాహితను లేక్ అవుట్ పోస్ట్ పోలీసులు సకాలంలో స్పందించి రక్షించారు.

**ఘటన వివరాలు:**

చిగురుమామిడి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన పి. రాణి (తండ్రి: రాములు) అనే మహిళ మనస్తాపానికి గురై, ఎల్.ఎమ్.డి డ్యామ్ సమీపంలో నిద్రమాత్రలు మింగి మంగళవారం రాత్రి ఆత్మహత్యకు ప్రయత్నించింది. అనంతరం ఆమె స్వయంగా డయల్ 100 కి సమాచారం అందించింది.

**పోలీసుల వేగవంతమైన చర్యలు:**

కంట్రోల్ రూమ్ నుండి సమాచారం అందుకున్న వెంటనే లేక్ అవుట్ పోస్ట్ ఆర్.ఎస్.ఐ రమేష్,హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్,హోంగార్డ్ శ్రీనివాస్,బ్లూ కోల్ట్స్ సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అపస్మారక స్థితిలోకి వెళు_న్న రాణిని తక్షణమే రక్షించి, తమ వాహనంలోనే కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాధితురాలు ఆసుపత్రిలో చికిత్స పొందుతోందని,ఆమె ప్రాణాలకు ముప్పు లేదని వైద్యులు తెలిపారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి ప్రాణాలను కాపాడిన ఆర్.ఎస్.ఐ రమేష్ మరియు సిబ్బందిని సీపీ గౌష్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆంజనేయస్వామి దేవాలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలు



**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఏప్రిల్, 02 :** కోరుట్ల పట్టణంలో హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆంజనేయ స్వామి దేవాలయాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జువ్వాడి నర్సింగరావు కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్‌లతో కలిసి పట్టణంలోని బస్టాండ్ రోడ్డులో గల హనుమాన్ దేవాలయాన్ని సందర్శించి ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని జువ్వాడి నర్సింగరావు,తిరుమల వసంత గంగాధర్‌లు కలిసి ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని అతి పురాతన శ్రీ మహాదేవ స్వామి దేవాలయ ప్రాంగణంలో గల ఆంజనేయ స్వామిని కూడా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అక్కడ కూడా నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ఆంజనేయ స్వామి కృపాకటాక్షాలతో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని,ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్, 17వ వార్డు కౌన్సిలర్ సోగ్రాబి,మహాదేవస్వామి ఆలయ చైర్మన్ చెన్నవేని రాములు, మాజీ చైర్మన్ పిట్టల నరేష్, హనుమాన్ దేవాలయ ఈఓ యం.విక్రమ్,జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య, పలువురు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ ధర్మకర్తలు, హనుమాన్ దీక్ష స్వాములు, భక్తులు మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా సిరిసిల్లలో 317వ సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 02 :** సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి శాఖ,రాజన్న సిరిసిల్ల అద్వర్యంలో 317వ సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతిని పరస్కరించుకొని,జిల్లా కలెక్టర్ గారి కార్యాలయంలోని అడిటోరియుం లో జిల్లా వెనుక బడిన తరగతుల అభివృధి అధికారి జిల్లా గౌడ కులస్తుల ప్రతినిధులుపాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి చిత్ర పటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమములో శ్రీమతి యం. సౌజన్య, జిల్లా వెనుక బడిన తరగతుల అభివృధి అధికారి గారు, మరియు జిల్లా గౌడ కుల ప్రతినిధులైన రాజన్న సిరిసిల్ల జిల్లా అద్యక్షులు శ్రీ, చిదుగు గోవర్ధన్ గౌడ్ గారు ప్రధాన కార్యదర్శి బుర్ర నారాయణ గారు, క్యాషియర్ శ్రీ తిరుపతి గారు అధికార ప్రతినిధులు శ్రీ లక్ష్మిపధి గారు, మల్లేశం గారు, రామ గారు, అర్గనైసే సెక్రటరీ శ్రీ రాజు గౌడ్ గారు, మల్లికార్జున్ గారు, టౌన్ డిపో- 1 ప్రెసిడెంట్ శ్రీ బుర చిన్న అంజయ్య, టౌన్ డిపో- 2 ప్రెసిడెంట్ శ్రీ పరశురంలు,టౌన్ డిపో- 3బండారి శ్రీనివాస్ గారు టౌన్ డిపో- 4 శ్రీ పాకాల అంజయ్య టౌన్ డిపో- 5 బాలసాని అంజయ్య,మండల ప్రతినిధులు శ్రీ దేవరాజు,కార్తీక్ గౌడ్, మహేష్, శివ కుమార్,శ్రీనివాస్,రవి,పందిర్ల శ్రీనివాస్ ,పర్శరాములు తదితరులు పాల్గొన్నారు. మండల గౌడసంక్షేమ సంఘం ఎల్లారెడ్డిపేట లో మండల ప్రధానకార్యదర్శి పందిళ్ళ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగ నిర్వహించారు.కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి పందిళ్ళ లింగ గౌడ్,మండల ఉపాధ్యక్షులు కోలా నారాయణ,పర్శరాములుగౌడ్ ఆశాగౌడ్ పాల్గొన్నారు.పాపన్న జీవిత చరిత్రను తెలియచేస్తూ..వారి జయంతి.వర్ధంతి.. జరుపుకోవడం కాకుండా..వారి ఆశయాలను సమాజం కు తెలియ చేస్తూ..వారు బడుగు బలహీన వర్గాల కోసం పోరాడి వారి జీవితాన్ని త్యాగం చేశారో..వారిని స్మరించుకుంటూ బడుగు బలహీన వర్గాలు విద్య,ఆర్థిక, పరంగా చాలా ఎదిగి బడుగు బలహీన అభ్యున్నతికి కృషిచేయాలని..ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ తెలియ చేశారు. జిల్లా కార్యదర్శి లింగగౌడ్ మాట్లాడుతూ .. సర్వాయి పాపన్న ఒక కులానికి సామాజికవర్గానికి చెందిన వ్యక్తిగా చూడవద్దని.అతను నిజాం పెత్తందార్ల కాలంలో అన్ని బడుగు బలహీన వర్గాలని ఏకం చేసి...పోరాడి గోల్కొండ ఖిలాన్ ఏలిన ఏకైక మహారాజు పాపన్నగౌడ్ మన బడుగు బహీనవర్గాలు సామాజికంగా రాజకీయంగా ఎదగాలని తెలియ చేశారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**-వాడవాడలో అంజన్న ఆలయాల్లో ప్రత్యేక పూజలు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 2 :** శ్రీ పవనసుత అంజనీపుత్ర హనుమాన్ జయంతి వేడుకలు గురువారం మంథని పట్టణంలోని ఆంజనేయ స్వామి ఆలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గంటల నుండి భక్తుల సందర్శనతో ఆలయాల్లో పండుగ వాతావరణం నెలకొంది. చైత్రమాసం పౌర్ణమితి రోజున శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అలాగే శ్రీ ఆంజనేయ స్వామి జననం వైశాఖ మాసం కృష్ణ దశమి కర్కాటక లగ్నం పూర్వాభాద్ర నక్షత్రంలో వైదృతి యోగంలో అంజనా దేవి ఆంజనేయ స్వామి కి జన్మనిచ్చింది. కాబట్టి వైశాఖ మాసంలో కూడా హనుమాన్ జయంతి జరుపుకోవడం అనాదిగా వస్తుంది. మంథని పట్టణంలోని తమ్మి చెరువు కట్ట, రావులచెరువు కట్ట, పెంజేరుకట్ట, వాగు గడ్డ, బోయినపేట గ్రామంలోని ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ బలవీర హనుమాన్ దేవాలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.హనుమాన్ జయంతి పురస్కరించుకొని పెంగేరి కొట్ట హనుమాన్ దేవాలయంలో నెల రోజులపాటు ఘనంగా భజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గురువారం చక్రిభజన కార్యక్రమంలో అన్ని వాళ్లకు చెందిన భక్తులు భజనలో పాల్గొన్నట్లు ఆలయ నిర్వాహకులు దహగం లింగన్న, లోకే మనోహర్, టక్కేగారి రాధాకృష్ణ, లోకే శరత్,చిలప్పగారి శివలు తెలిపారు. శుక్రవారం అన్ని దేవాలయాలు అన్న దాన కార్యక్రమంఏర్పాటు చేయనున్నారు.

**అతులిత బలధామ హనుమా హనుమ ద్విజయోత్సవం**

ఉత్తరాది వారికి చైత్ర పూర్ణిమ హనుమజ్జయంతి. దానినే మనవారు హనుమద్విజయోత్సవం అంటారు. ఒరియా ప్రజలు మేష సంక్రాంతినాడు హనుమజ్జయంతి జరిగినట్లు భావిస్తారు. తమిళనాట మార్గశిర అమావాస్య నాడు హనుమజ్జయంతిని నిర్వహిస్తారు. మార్గశిరంలోనే శుద్ధ త్రయోదశి తిథిని కన్నడ ప్రజలు జరుపుకుంటారు. ఆనాడే తెలుగునాట హనుమద్వ్రతం చేసుకునే ఆచారం ఉంది. జ్యేష్ఠమాసంలో సువర్చలా హనుమంతుల కల్యాణం నిర్వహిస్తారు.హనుమంతుని భక్తులకు ఎన్నడూ అపజయం లేదు. ఓటమి లేదు. లక్ష్యసాధనలో తనకంటూ ఒక నిర్దుష్ట మార్గాన్ని ఆచరణాత్మకంగా ప్రకటించిన కార్యసాధకుడు. అమేయ బలపరాక్రమ సంపన్నుడైనా అంతా రామనామ మహిమ అనే ఒక్కమాటతో అచంచలమైన స్వామిభక్తిని ప్రకటించే దాసానుదాసుడు. ఇన్ని సుగుణాల కలబోత కనుకనే ఆంజనేయుడు అందరి దైవం. చైత్రపౌర్ణమికి భక్తులు హనుమద్దీక్షా స్వీకారం చేస్తారు. హనుమద్దీక్షా పరులకు శారీరక మానసిక రుగ్మతలు, భూత ప్రేత పిశాచ బాధలు తొలగి సుఖ శాంతులు కలుగుతాయి. దీక్షా నియమాలను పాటించగలిగే వారందరూ ఈ దీక్షాస్వీకారానికి అర్హులే. హనుమంతుని కంటే గొప్పదైవం లేదని మహర్షులందరూ నిర్ణయించారంటుంది వానరగీత. కలియుగంలో హనుమను ఒక్కడిని సేవిస్తే సకల దేవతలనూ ఉపాసించినట్లే అని ఈశ్వరుడే స్వయంగా చెప్పాడు.హనుమ జ్జయంతినాడు ఆంజనేయుని పూజిస్తే సకల శుభాలు లభిస్తాయి.అంజనాదేవి,కేసరి దంపతులకు చిరకాలం సంతానం కలగలేదు. భర్త అనుమతి తీసుకుని అంజన వేంకటాద్రికి వెళ్లి శివుని కోసం తపస్సు చేసింది. వాయువు ఆమెకు రోజూ ఒక ఫలం"ఆహారంగా అందించే వాడు. ఆ ఫలం మాత్రమే తింటూ ఆమె వేయి సంవత్సరాలు తపస్సు చేసినట్లుగా పరాశర సంహిత చెబుతోంది. అంజన' తపస్సు చేయడం వల్ల ఏడుకొండలలో ఒక కొండకు అంజనాద్రి అని పేరు వచ్చినట్లు బ్రహ్మాండపురాణంలోని తీర్థ ఖండంలో" ఉంది.పూర్వం ఒక పండుగ రోజున పారతీ పరమేశ్వరులు వేంకటాద్రికి వచ్చారు. అక్కడి వాతావరణానికి పులకించిన పార్వతి భర్తతో "మనమిద్దరం వానర రూపాలలో క్రీడిద్దాం" అని కోరింది.శివుడు సరే అనడంతో పార్వతి గర్భం ధరించింది.